www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 18 | డిసెంబర్ | 2025 పేజీలు : 8

## బాజుమల్లాయిగూడెంలో సిపిఐ విజయ దుందుభి





2లో

# మూడో విడతలోనూ హస్తానిదే హవా

**-పుంజుకున్న బిఆర్ఎస్**
**-కొత్తగూడెం నియోజక వర్గంలో సిపిఐ హవా**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొత్తంగా హస్తం హవా కొనసాగింది. మూడవ దఫా ఖమ్మం జిల్లాలో మొత్తం ఎన్నికలు జరిగిన 168 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను సాధించింది. కల్లూరు మండలంలో మాత్రం బిఆర్ఎస్ తన హవాను కొనసాగించింది. మొత్తం 11 స్థానాల్లో విజయం సాధించగా కాంగ్రెస్ నాలుగు స్థానాలకే

మిగతా 2లో..

# నల్లనేలపై ఎర్రజెండా రెపరెపలు





- కొత్తగూడెంలో సిపిఐ హవా
- పెద్దఎత్తున సర్పంచ్‌లతో పాటు వార్డులు కైవసం
- ఫలించిన కూనంనేని, పాషా వ్యూహం

సింగరేణికి ముఖ్య కేంద్రంగా వెలుగొందుతూ దేశంలోనే నల్ల బొగ్గుకు కేంద్రమైన కొత్తగూడెంలో మరోసారి ఎర్రజెండా రెపరెపలాడింది. ప్రలోభపర్వం పరాకాష్టకు చేరిన సందర్భంలో ప్రజలు ప్రలోభాలను తోసిరాజిని ఎర్రజెండాకు పట్టం కట్టారు. మూడో విడత ఎన్నికలు జరిగిన లక్ష్మీదేవిపల్లి, సుజాత నగర్ మండలాల్లో సిపిఐ విజయఢంకా మోగించింది. సిపిఐని ఓడించాలని ఎన్ని కుయుక్తులు పన్నినా సిపిఐకి ఉన్న ప్రజాబలం ముందు నిలువలేకపోయారు. స్థానిక శాసన సభ్యుడు కూనంనేని రాజకీయ వ్యూహం, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా రాజకీయ చతురత వెరసి సిపిఐ అభ్యర్థులను విజయతీరాలకు చేర్చాయి. కీలకమైన పలు పంచాయతీలను సిపిఐ కైవసం చేసుకుంది. లక్ష్మీదేవిపల్లిలో మెజారిటీ స్థానాలను గెలుచుకోగా, సుజాతనగర్, ఆళ్ళపల్లి మండలాల్లోనూ సిపిఐ గ్రామపంచాయతీల్లో ఎర్రజెండా ఎగరవేసింది. మెజారిటీ వార్డులను కైవసం చేసుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తన సత్తాను చాటింది. పంచాయతీ సర్పంచ్‌లతోపాటు ఉపసర్పంచ్ స్థానాలను కూడా అధికంగా గెలుచుకుంది.

2లో

-ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం

# గ్రామాల్లో మెరుగైన పాలన అందించాలి

**సర్పంచులకు సూచించిన మంత్రి పొంగులేటి**



**ప్రజాపక్షం/కూసుమంచి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచిలోని ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచిన ప్రజా ప్రతినిధులను బుధవారం కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శాలువ కప్పి, స్వీట్లు తినిపించి మంత్రి అభినందనలు తెలిపారు. అలాగే ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను కూడా అభినందిస్తూ, గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా, బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులను కూడా కలిసి ఆయన మాట్లాడారు. అధైర్యపడొద్దని, పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేస్తూనే ఉండాలని హితవు పలికారు. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధైర్యం చెప్పారు.

# మూడో విడతలోనూ హస్తానిదే హవా









(మొదటిపేజీ తరువాయి)
పరిమితమైంది. మూడవ దఫా కారేపల్లి, ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో ఎన్నికలు జరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సుజాత నగర్, ఇల్లందు, ఆళ్లపల్లి, గుండాల, లక్ష్మి దేవిపల్లి మండలాల్లో ఎన్నికలు జరిగాయి. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలో మొత్తం 33 గ్రామ పంచాయతీలకు గాను కాంగ్రెస్ 22, బిఆర్ఎస్ ఎనిమిది పంచాయతీలను గెలుచుకోగా సత్తుపల్లి మండలంలో కాంగ్రెస్ తన హవాను కొనసాగించింది. 11 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్, నాలుగు చోట్ల బిఆర్ఎస్, మూడుచోట్ల కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు విజయం సాధించగా గతంలో మూడు పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. జూలూరుపాడు మండలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. వేంసూరు మండలంలోనూ కాంగ్రెస్ హవా కొనసాగగా తల్లాడ, ఏన్కూరు మండలాల్లో కాంగ్రెస్‌దే పైచేయి అయినప్పటికీ బిఆర్ఎస్ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంది. 40 గ్రామ పంచాయతీలు ఉన్న కారేపల్లిలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. తల్లాడ మండలంలో కొత్త వెంకటగిరి, రాంచంద్రాపురం, అంబేడ్కర్ నగర్, వెంకన్నపేట, రెడ్డిగూడెం, పినపాక, తెలగారం, మంగాపురం, రామానుజవరం పంచాయతీలను కాంగ్రెస్ గెలుపొందగా గొల్లగూడెం, అంజనాపురం, బాలపేట పంచాయతీలను బిఆర్ఎస్ గెలుచుకుంది. కలకోడిమ లో సిపిఎం గెలుపొందింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లక్ష్మి దేవిపల్లి మండలంలో సిపిఐ జోరు కొనసాగింది. కడపటి వార్త అందే సమయానికి 14 పంచాయతీలలో సిపిఐ విజయం సాధించింది. సుజాతనగర్ మండలంలో మూడు, ఆళ్లపల్లి మండలంలో ఒక గ్రామ పంచాయతీలో విజయం సాధించింది. మేజర్ గ్రామ పంచాయతీల ఫలితాలు ప్రకటించాల్సి ఉంది. గ్రామ పంచాయతీ మూడవ దశ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అధికార యంత్రాంగం ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు పోలింగ్ ప్రారంభమైన నాటి నుంచి పెద్ద సంఖ్యలో పోలింగ్ బూత్‌ల వద్దకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు సైతం ఓటు హక్కును వినియోగించుకునేందుకు చలిని సైతం లెక్కచేయక ఉదయమే వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు.

# నల్లనేలపై ఎర్రజెండా రెపరెపలు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదనేది మరోసారి రుజువైంది. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయాల పరంపరా కొనసాగింది. దీంతో అగ్రభాగాన గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానాలకు కైవసం చేసుకుంది. బుధవారం జరిగిన మూడో విడతలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో లక్ష్మి దేవిపల్లి మండలం, సుజాతనగర్ మండలాల్లో ఎన్నికలు జరిగాయి. లక్ష్మి దేవిపల్లి మండలంలో 12 స్థానాల్లో విజయం సాధించారు. ఇందులో 11 స్థానాల్లో భారీ మెజార్టీ దగ్గించుకోగా అ మండలంలోని అనిశెట్టిపల్లి సర్పంచ్ స్థానం ముందుగానే ఇనానిమస్ అయ్యింది. అదే విధంగా సుజాతనగర్ మండలంలో మొత్తం 3 స్థానాలు కైవసం కాగా, ముందుగానే 2 ఇంక్లైన్ స్థానం ఏకగ్రీవం అయ్యింది. అదేవిధంగా ఆళ్లపల్లి మండలంలో1 సర్పంచ్ స్థానం కూడా సిపిఐ ఖాతాలో చేరింది. దీంతో మూడో విడత ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థులు 16 మంది స్థానాలను కైవసం చేసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చోటుచేసుకున్న చేసుకున్న అనేక వ్యూహాత్మక పరిణామాలతో సిపిఐ తన అభ్యర్థులను భరిలోకి దింపింది. దీంతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు రాజకీయ చతురత అభ్యర్థులను విజయ తీరాలకు చేర్చింది. అధ్యాంతం అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ప్రచారాల్లో పాల్గొన్ని ఆయా ప్రాంతాల్లో ప్రత్యర్థులతో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ సిపిఐ బలపరిచిన అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసి విజయ తీరాలు చేర్చారు. మరో ప్రక్క సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా ప్రతి ప్రాంతాన్ని చుట్టిముట్టి తనదైన శైలిలో రాజకీయ పరిస్థితులను లెక్కలు కడుతూ పారించిన పాచిక గెలుపు తీరాలకు చేర్చింది. ఓ ప్రక్క కూనంనేని, మరో ప్రక్క సాబీర్ పాషా కొత్తగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా సిపిఐ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకోసం రాష్ట్ర, జిల్లా, ఆయా మండలాల నాయకత్వాలను కలుపుకుని అహర్నిశలు శ్రమించారు. దీంతో కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ తిరుగులేని శక్తిగా మరోసారి అవతరించింది.

**గెలుపొందిన అభ్యర్థులు వీరే**

1. బాడిష మౌనిక లక్ష్మీ పురం లక్ష్మీ దేవిపల్లి మండలం
2. గరిక ఉపేందర్ సీతంపేట సుజాతనగర్ మండలం
3. కంగల అంజలి హేమంచంద్రాపురం లక్ష్మీ దేవిపల్లి మండలం
4. నూనావత్ హతిరామ్ లాలూ తండా లక్ష్మీ దేవిపల్లి మండలం
5. వజ్జ ఈశ్వరమ్మ చేతకొండ లక్ష్మీ దేవిపల్లి మండలం
6. తాటి లక్ష్మ ణ్ మైలారం లక్ష్మీ దేవిపల్లి
7. మాలోత్ రామనాథం కోయగూడెం సుజాతనగర్ మండలం
8. పగిడ రాంబాబు పునుకుడుచెలక లక్ష్మీ దేవిపల్లి మండలం
9. వజ్జ ఉమా వెంకటాపురం ఆళ్లపల్లి మండలం
10. మలకం ఉమా మహేశ్వరి బంగారు చెలక లక్ష్మీ పురం మండలం
11. కొర్సా వీరబాబు అనిశెట్టిపల్లి లక్ష్మీ దేవిపల్లి మండలం (ఇనానిమస్)
12. గుగులోత్ అరుణ 2 ఇంక్లైన్ సుజాతనగర్ మండలం (ఇనానిమస్)
13. గుగులోత్ బీబు సీతారాంపురం లక్ష్మీ దేవిపల్లి మండలం
14. ఈసం కళ్యాణి లోతువాగు లక్ష్మీ దేవిపల్లి మండలం
15. జర్పుల దేవి అశోక్‌నగర్ లక్ష్మీ దేవిపల్లి మండలం
16. గుగులోత్ ప్రేమ్‌చంద్ హమాలీ కాలనీ లక్ష్మీ దేవిపల్లి మండలం

## బాజుమల్లాయిగూడెంలో
# సిపిఐ విజయ దుందుభి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెంలో సిపిఐ అభ్యర్థి కోరం కోటమ్మ ఘన విజయం సాధించారు. ఆమె వరుసగా రెండవ సారి సిపిఐ నుంచి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గ్రామంలో సిపిఐ తరుపున పోటీ చేసిన కోటమ్మ సమీప సిపిఎం అభ్యర్థిపై 43 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కోటమ్మ గతంలో సర్పంచ్‌గా పనిచేసినప్పుడు చేసిన అభివృద్ధి, పార్టీ సహకారం కోటమ్మను విజేతగా నిలిపాయి. సిపిఐ మొదటి నుంచి ఈ గ్రామ పంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించింది. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్ , సహాయ కార్యదర్శి జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, రావి శివరామకృష్ణ, మండల నాయకులు ఉంగరాల సుధాకర్, బాగం మాధవరావు తదితరులు స్థానిక ప్రచారంలో పాల్గొన్నారు. మొత్తం ఎనిమిది వార్డులకు గాను ఐదు వార్డుల్లో సిపిఐ విజయం సాధించింది. సర్పంచ్ స్థానాన్ని సైతం గెలుచుకుంది. సిపిఐ శ్రేణులు, దివంగత సిపిఐ నేత బాగం నారాయణ స్తూపం వద్ద నివాళులర్పించారు. గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాజుమల్లాయిగూడెంలో వరుసగా రెండవ సారి సిపిఐ సర్పంచ్, ఉప సర్పంచ్ స్థానాలను గెలుచుకుంది. కారేపల్లి మండలంలో గణనీయమైన స్థాయిలో వార్డు మెంబర్లను గెలుచుకుంది.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

**ప్రజాపక్షం/వైరా:** వైరా మండల స్టేజిపినపాక గ్రామ సమీపంలో బుధవారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టడంతో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ మండలం ముద్దునూరు గ్రామానికి చెందిన మండే నాగరాజు(28), నర్రావుల శ్రీకాంత్ ఇద్దరు కలిసి పనిమీద వైరా వచ్చారు. వైరాలో పనులు ముగించుకొని తమ స్వగ్రామానికి వెళుతున్న సమయంలో శ్రీకాంత్ ద్విచక్రవాహనం నడుపుతుండగా నాగరాజు వెనుక కూర్చొని ఉన్నాడు. స్టేజిపినపాక గ్రామ సమీపంలో టూవీలర్ అదుపుతప్పి పల్టీకొట్టడంతో వెనుక కూర్చొన్న నాగరాజుకు తల, ఇతర శరీర భాగాల మీద బలమైన గాయాలు కాగా శ్రీకాంత్ ఎడమ చేతికి బలమైన గాయమైంది. దాంతో స్థానికులు 108 వాహనంలో ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మండే నాగరాజు మార్గమధ్యలో మృతి చెందాడు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భద్రాద్రిలో దారుణ హత్య




**ప్రజాపక్షం/ ఖమ్మం :** భద్రాచలంలో పట్టపగలు జరిగిన హత్య సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో పాల్వంచకు చెందిన రవివర్మ ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే... రవివర్మ వ్యక్తిగత పనులపై భద్రాచలం వెళ్లాడు. చర్ల రోడ్డులోని కెకె ఫంక్షన్ హాల్ సమీపంలో తన మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా మరో మోటార్ సైకిల్ ఢీకొట్టింది. రెండు మోటార్ సైకిళ్లు ఢీకొన్న ఘటనకు సంబంధించి కొందరు యువకులు రవివర్మతో ఘర్షణ పడ్డారు. ఆ ఘర్షణలో కొందరు యువకులు రవివర్మపై కత్తులతో దాడి చేశారు. ఈ ఘటన భద్రాచలం పట్టణంలో పట్టపగలు జరగడం, హంతకులు నడుచుకుంటూ వెళ్లడం స్థానికులను భయకంపితులను చేసింది. ఘటనలో గాయపడిన రవివర్మను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భద్రాచలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుండాలలో ప్రశాంతంగా
# ముగిసిన ఎన్నికలు

-కాంగ్రెస్‌కే ఆధిక్యత.. ఉనికి చాటిన ఎన్డి, బిఆర్ఎస్






**ప్రజాపక్షం/ గుండాల :** గుండాలలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. మండలంలో కాంగ్రెస్ ఆధిపత్యాన్ని ప్రదర్శించగా ఎన్డి, బిఆర్ఎస్ లు కూడా ఉనికిని చాటాయి. మండల కేంద్రం గుండాలలో ఎన్డి అభ్యర్థి కోరం సీతారాములు, రోళ్లగడ్డలో బిఆర్ఎస్ అభ్యర్థి భూక్యా మంగమ్మ విజయం సాధించగా లింగగూడెం చింతా వెంకటేశ్వర్లు తుడుందెబ్బ విజయం సాధించారు. పడుగోనిగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి ఈసం సంజీవరావు, శంభునిగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి ఈసం సుమలత, శెట్టిపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ఢిల్లీ వసంతరావు, మామకన్నులో స్వతంత్ర అభ్యర్థి కల్తీ రజిత, దామరతోగులో కల్తీ కృష్ణారావు కాంగ్రెస్ విజయం సాధించారు. కాచినపల్లిలో ఎన్డి అభ్యర్థి జర్పుల కిషన్‌రావు, సాయనపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి కల్తీ కృష్ణవేణి లు విజయం సాధించారు.

# పంచాయతీ తుది పోరుకు కట్టుదిట్టమైన భద్రత

## - పోలీసు కమిషనర్ సునీల్‌దత్



ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీసు కమిషనర్ సునీల్ దత్ అన్నారు. బుధవారం సమస్యత్మక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. అక్కడి పోలీసు బందోబస్తును పర్యవేక్షించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. పెనుబల్లి, కల్లూరు మండలాల్లోని చింతగూడెం, ఎరుగట్ల, లంకపల్లి, ఎర్రబోయినపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. మధ్యహ్నాం ఒంటి గంట వరకు లైన్‌లో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అనంతరం లెక్కింపు ప్రశాంతంగా ముగిసిందన్నారు. పోలీసు యాక్ట్ బిఎన్‌ఎస్‌ఎస్ 163 అమలులో ఉన్నందున విజేతలేన వారి ఊరేగింపులకు అనుమతించలేదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానికులకు సూచించినట్లు సిపి తెలిపారు.

# సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన అడిషనల్ డిసిపిలు





ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : మూడోవిడత పంచాయతీ ఎన్నిక సందర్భంగా బుధవారం సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డిసిపిలు లా అండ్ అడర్, ఆడ్మిన్ ప్రసాద్‌రావు, భోజా రామానుజం వేర్వేరుగా పరిశీలించారు. తల్లాడ, కల్లూరు, విఎం బంజర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను లా అండ్ ఆడర్ అడిషనల్ డిసిపి ప్రసాద్‌రావు పరిశీలించగా ఏన్కూరు మండలంలోని తూటక్క, లింగన్నపేట, కోదాండరామాపురం, తిమ్మారావుపేట, సూర్యతండా, గార్లవోడ్డు, అక్కినపురం తండా, రేపల్లెవాడ, భద్రూనాయక్ తండాలను అడిషనల్ డిసిపి అడ్మిన్ రామానుజం సందర్శించారు. సందర్భంగా వారు ఆక్కడి పోలీసు పహారా తీరును పరిశీలించి విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగిసేలా చూడాలన్నారు. సమన్వయంతో పనిచేస్తూ కౌంటింగ్ ప్రక్రియ విజయవంతం చేయాలని ఆదేశించారు. పోలీసు సెక్షన్ బిఎన్‌ఎస్‌ఎస్ 163 అమలులో ఉన్నందున ఊరేగింపులకు అనుమతించ వద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

## - కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీలోని ప్రజలకు అధికారులు, కార్మికులు జావాబుదారీగా ఉండాలని, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. బుధవారం మున్సిపాలిటీపరిధిలోని టిసివిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో అవగాహణసదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మనం ఏ పనిచేసిన అది మున్సిపాలిటీకి, ప్రజల ఖ్యాతిని పెంచేవిధంగా ఉండాలి తప్ప తగ్గించేల కాదన్నారు. అధికారులు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. నిరంతరం నేర్చుకునే పనిలో ఉండటం ద్వారా మన ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షణ, పారిశుధ్య కార్యక్రమాలు, ఇంటి పన్నులు వసూళ్లు, వీధి దీపాల ఏర్పాటు, ఇఎస్ఐ ద్వారా వైద్య, నగదు సేవలు, ఇపిఎస్‌ఎఫ్‌తో పాటు పలు ముఖ్య అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆర్‌ఓ శ్రీధర్‌రెడ్డి, మేనేజర్ మణి, శానిటరీ ఇంఛార్జులు కిరణ్, శ్రీనివాస్, ఎన్విరమెంట్ ఇంజనీర్ ఎస్‌కే ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# టిబి వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## -జిల్లా క్షయ నివారణ అధికారి వరికూటి సుబ్బారావు



ప్రజాపక్షం/ మధిర : టిబి వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు అన్నారు. బుధవారం మండలంలోని దెందుకూరు, మాటూరుపేట పిహెచ్‌సిలను, మధిర పిపి యూనిట్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిల్లో రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో చిన్న పిల్లలల్లో టిబి వ్యాధిని గుర్తించాలని, పిల్లల్లో శ్వాసకోస వ్యాధులు టిబి వలన ఊపిరితిత్తులకే కాకుండా మిగితా శరీర అవయవాలకు సోకే అవకాశం ఉందని, టిబి లక్షణాలు ఉంటే దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలల్లోని వైద్యులను సంప్రదించి సరైన చికిత్స తీసుకుంటే దానిని నియంత్రివచ్చునని తెలిపారు. టిబి వ్యాధిపై వైద్య సిబ్బంది ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్, డాక్టర్ వీరబాబు, డాక్టర్ రామ్మోహన్ నాయక్, హెడ్ నర్స్ శైలాజ, హెచ్‌వి వెంకటేశ్వర్లు, హెచ్ఇఓ శరత్, టిబి ట్రిట్మెంట్ సూపర్‌వైజర్ సందీప్, టిబి నోడల్ పర్సన్ లంకా కొండయ్య, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ సేవా ధృక్పథాన్ని అలవర్చుకోవాలి



ప్రజాపక్షం/మధిర : ప్రతిఒక్కరూ సేవా ధృక్పథాన్ని అలవర్చుకుని ఎదుటి వారికి తమ తోచిన విధంగా సహాయం చేయాలని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి, మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ నాళ్ళ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మధిర మున్సిపాల్టీ పరిధిలోని ఆదరణ సేవా ఫౌండేషన్ నందు నాళ్ళ శ్రీనివాసరావు తండ్రి నాళ్ళ వెంకటరామారావు తిథి సందర్భంగా అనాధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా పెళ్లి రోజు, పుట్టిన రోజు, తదితర సందర్భాల్లో అనాధులకు, అబాగ్యులకు సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. దీని వలన అనాధాశ్రమాలు నడిపించే వారికి ఎంతో తోడ్పాటునందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాళ్ళ జీవనకృష్ణ, నాళ్ళ మురళీకృష్ణ, నాళ్ళ శ్రీనివాసరావు, మాధవరపు నాగేశ్వరరావు, మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జివి, బాణాల శంకరాచారి, ఆదరణ సేవా ఫౌండేషన్ అధ్యక్షురాలు నిస్సి హరిణి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మికి నివాళులర్పించిన మాజీ మంత్రి పువ్వాడ





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరం ఆరవ డివిజన్ కార్పోరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు మాతృమూర్తి నాగండ్ల లక్ష్మి మృతిపట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం నాగండ్ల లక్ష్మి దశ దిన కర్మకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు. అదేవిధంగా గోపాలపురం బిఆర్‌ఎస్ నాయకుడు గొల్లపూడి రాంప్రసాద్ తండ్రి గొల్లపూడి నర్సింహారావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. రఘునాథపాలెం మండలం పుటానితండా బిఆర్‌ఎస్ నాయకులు బానోత్ బాలాజీ మాతృమూర్తి బానోత్ రంగి బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె పార్థివ దేహాన్ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, బిఆర్‌ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మండల అధ్యక్షులు వీరునాయక్, ఆంధ్రాబ్యాంక్ సొసైటీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, సూర్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చక్కని చేతిరాతతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్



ప్రజాపక్షం/ మధిర : మధిర మండలంలోని మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెరుగైన చేతిరాత కోసం తిరువూరుకు చెందిన కాలిగ్రఫీ రైటింగ్ మాస్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం చెరుపల్లి శ్రీధర్ మాట్లాడుతూ బాల్య దశ నుండి చేతిరాతపై చక్కని పట్టు సాధిస్తే భవిష్యత్‌లో జరగబోయే పరీక్షల్లో మంచి మార్కుల సాధనకు కాలిగ్రఫి శిక్షణ చక్కగా ఉపయోగపడుతుందని, చేతిరాత నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు జ్ఞానాభివృద్ధికి, సృజనాత్మకత పెరగడానికి, మంచి మార్కులు సాధించడానికి సహయపడుతుందని అన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న చిన్నారులందరికీ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుని ఊటుకూరి రామరత్నం సుమారు రూ.3వేలు విలువైన నోట్‌బుక్స్ ఉచితంగా అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శకమిటీ ఛైర్మన్ కొట్టె వెంకట్రావమ్మ, ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు, లావుడ్య రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాసంగులపాటి రవికి పరామర్శ



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం జరిగిన గొడవల్లో గాయపడి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పాసంగులపాటి రవిని వైరా వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ బోళ్ళ గంగారావు, మాజీ యువజన కాంగ్రేస్ అధ్యక్షుడు పమ్మి అశోక్, నారపనేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్‌రెడ్డి, వీరంశెట్టి సీతారాములు, తేల్లూరి వీరయ్య తదితరులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలోపేతానికి కృషి చేయాలి



ప్రజాపక్షం/ మధిర : త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బిజెవైఎం జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మధిరలో టౌన్ అధ్యక్షులు శివరాజ్ సుమంత్ ఆధ్వర్యంలో ఎన్నికల కార్యచరణ సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాల్టీ పరిధిలోని అన్ని డివిజన్‌ల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గుర్తించి వాటి పరిష్కారానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసి అధిక స్థానాల్లో గెలిపించి బిజెపి సత్తాను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు, జిల్లా నాయకులు చిలువేరు సాంబశివరావు, పాపట్ల రమేష్, డివిఎన్ సోమేశ్వరరావు, బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్రబాబు, దోర్నాల రవీంద్ర, బొడ్డు మాధవసాయి, గౌసిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నామగణికి రూ.31వేల ఆర్థికసాయం



ప్రజాపక్షం/బూర్గంపాడు: టిఎస్ఎస్‌యూఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తరుపున మెసెంజర్ నాగమణికి రూ 31వేల ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం సభ్యులు మాట్లాడుతూ మెసెంజర్ నాగమణిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బూర్గంపాడు మండల విద్యావనరుల కేంద్రంలో అటెండర్‌గా గత 15 సంవత్సరాలుగా సర్వీస్ చేస్తున్నారని, గత నెలలో విధి నిర్వహణలో భాగంగా ఆఫీస్‌కి వస్తున్న క్రమంలో దురదృష్టవశాత్తు ఆక్సిడెంట్ అయిందన్నారు. ఆపరేషన్‌కి దాదాపు రెండు లక్షలు ఖర్చు అయ్యిందని, అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సమ్మెకాలంలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే వారికి హెల్త్ కార్డ్ ఉండేదని, కావున ప్రభుత్వం స్పందించి నాగమణికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన సమ్మె హామీలు అమలు చేయాలని ఎంఈవోకి వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చందు భట్టు, ప్రధాన కార్యదర్శి సిద్దు, మహిళా అధ్యక్షురాలు తులసి, నాయకులు మోహన్, రామకృష్ణ, కుమారి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం



ప్రజాపక్షం/బూర్గంపాడు: పేదోడి సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యమని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వర్స మంగమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు కోర్సా గాంధీ, గుగులోత్ నాగేశ్వరరావు స్లాబ్ పూజా కార్యక్రమానిక నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో పాటు ఉప్పుసాక పంచాయితీ కాంగ్రెస్ పార్టీ నాయకులను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈసందర్భంగా నూతన గృహాన్ని నిర్మాణంలో లబ్దిదారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి స్లాబ్ పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టే విధంగా రానున్న మూడు సంవత్సరాలలో దశ వారీగా ఇందిరమ్మ ఇల్లులు తెచ్చి గ్రామాభివృద్ధి చెద్దామని మాట ఇస్తూ ఉప్పుసాక పంచాయితీలో 33 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని పూర్తి అయి, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు, ఉప్పుసాక కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కందుల రాంబాబు, సీనియర్ నాయకులు వర్సా లక్ష్మ య్య, ఎడమ రామారావు, ఉపాధ్యక్షులు కొర్స వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కొర్స వెంకట సోడె చంటి, తాటి దానియెలు, పట్టాభి, జారే లక్ష్మ య్య, ముర్రం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు పోలీసుల తోడ్పాటు



ప్రజాపక్షం/జూలూరుపాడు: గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఓటు వేయడానికి ఇబ్బందులు పడుతున్న ఓటర్లకు జూలూరుపాడు పోలీసులు తోడ్పాటు అందించి వారిని ఓటు హక్కు వినియోగించుకునేందుకు సహకరించారు. వివిధ మండలాల్లో ఆదివారం నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో విధి నిర్వహణలో ఉన్న పోలీసులు ఓటర్లకు పలుచోట్ల సహకారం అందించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఎన్నికల విధుల నిర్వహణలో భాగంగా బందోబస్తు నిర్వ హిస్తూ, ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులు, వికలాంగులు, మహిళలు, చిన్నపిల్లలతో వచ్చిన తల్లులకు పోలీసులు తగిన సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జూలూరుపాడు ఎస్సై రవి దివ్యాంగులను పోలింగ్ కేంద్రం గేటు వద్ద నుండి పోలింగ్ బూత్ వరకు వీల్ చైర్‌లలో తీసుకువెళ్లడం, ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత తిరిగి వారిని బయటకు తీసుకురావడం, చంటి పిల్లలతో వచ్చిన తల్లులు ఓటు హక్కు వినియోగించుకునే వరకు వారికి సహాయ సహకారాలు అందించడం కనిపించింది.

## రైతుబజార్‌కు ఎకరం భూమి కేటాయింపు

**- పత్రాలను డిస్టిక్‌మార్కెటింగ్‌శాఖకు అప్పగించిన తహశీల్దార్**



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని మద్దులపల్లి నుంచి మార్కెట్‌కు వెల్లే రోడ్డు దగ్గర రైతుబజార్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు సర్వే నెంబర్ 122లోని ఎకరం భూమిని రెవిన్యూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు గుర్తించారు. కాగా ఆ భూమిని రైతుబజార్‌కు కేటాయించిన పత్రాలను జిల్లా మార్కెటింగ్‌శాఖకు తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, మద్దులపల్లి మార్కెట్ సెక్రటరీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో విడత పోలింగ్ ప్రశాంతం

**-21 పంచాయతీలకు ఎన్నికలు**
**-పోలీస్ బందోబస్తులు పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ**







ప్రజాపక్షం/జూలూరుపాడు: జూలూరుపాడు మండల పరిధిలోని మూడో విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. బుధవారం మండలంలో ఎన్నికలు జరగగా, జిల్లా అధికార యంత్రాంగం పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టింది. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మూడవ విడత ఎన్నికల్లో మొత్తం 24 పంచాయతీలు ఉండగా, అందులో ఇప్పటికే రెండు పంచాయితీలు ఏకగ్రీవం అయ్యాయి. ఒక పంచాయితీ ఎన్నికలు నిలిపి వేయగా దీంతో మిగిలిన 21 పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ సజావుగానే సాగింది. మధ్యాహ్నం 2 గంటల నుండి అధికారులు కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఎన్నికల నిర్వహణ పూర్తిగా సవ్యంగా సాగేలా జిల్లా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటు వేసేందుకు వచ్చిన వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం లోనికి పంపించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ సెక్షన్ ను అమలు చేసి పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పోలీస్ యంత్రాంగం తగు చర్యలు చేపట్టింది. దీంతో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగిసింది.

**ఉదయం వేళ భారీగా పోలింగ్...**

బుధవారం ఉదయం 7 గంటల నుండే పోలింగ్ ప్రారంభం కాగా పల్లెవాసులు ఓటరు చైతన్యం కనబరిచారు. చలి తీవ్రతను సైతం లెక్క చేయకుండా ఉదయం నుండి ఓటర్లు క్యూ లైన్ లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. ఉదయం వేళ ఓటర్లు పెద్ద సంఖ్యలో రాగా ఆ తర్వాత క్రమంగా ఓటర్ల సంఖ్య తగ్గుతూ వచ్చింది. అభ్యర్థులు సైతం తమకు అనుకూలంగా ఓటు వేసే వారిని గుర్తించి వారిని ప్రత్యేకంగా ఆటోలలో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. దీంతో మధ్యాహ్నంతో పోలిస్తే ఉదయం వేళనే ఎక్కువ సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద కనిపించారు. మధ్యాహ్నం ఒంటి గంటలకు పోలింగ్ కేంద్రాలకు తాళాలు వేసి మిగిలిన వారు ఓటు హక్కు వినియోగించు కునేలా ఏర్పాట్లు చేశారు. ఆ తర్వాత రెండు గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా తొలుత వార్డు మెంబర్ల కౌంటింగ్ ను ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ స్థానాలకు కౌంటింగ్ పూర్తి చేశారు.

**పటిష్ఠ పోలీస్ బందోబస్తు...**

మూడో విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో జూలూరుపాడు మండలంలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధులను నిర్వ హిస్తున్న పోలీసులకు అడ్డుపడిన, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన, మద్యం, ఆహార పదార్థాలు, బహుమతులు పంచుతూ దొరికిన వారిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల నియమావళిని ఉల్ల గించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం ఉదయం నుండి ప్రారంభమైన ఎన్నికలు ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్ర సమస్యలు తలెత్తకుండా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తైనట్లు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలకు భారీ బందోబస్తు



ప్రజాపక్షం/జూలూరుపాడు: జూలూరుపాడు మండలంలోని మూడో విడత గ్రామపంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా జూలూరుపాడు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పంచాయితీ ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని పాపకొల్లు పంచాయితీలోని పోలింగ్ కేంద్రాన్ని, భద్రాద్రి జిల్లా సూపరిండెంట్ అఫ్ పోలీస్ రోహిత్ రాజు (ఐపీఎస్) కొత్తగూడెం డీఎస్ అబ్దుల్ రెహమాన్ ఎన్నికల అధికారులు పర్యటించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కట్టు దిట్టమైన బందోబస్తును నిర్వహించారు. మండలంలోని ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను విజిట్ చేశారు. సమస్యాత్మకంగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలను సైతం పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బలగాలు బందోబస్తు నిర్వ హించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రాల్లోనే ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు పోలీస్ ఉన్నత అధికారులు మండలంలోని జూలూరుపాడు పంచాయతీ, ఆనంతారం, పలు పంచాయతీ లపై ప్రధానంగా దృష్టి సారించారు. జూలూరుపాడు మండలంలో ఉన్నతాధికారుల పర్యటనల వలన ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎంతగానో దోహదపడ్డాయి. మండలంలోని మారుమూల గ్రామాలు గుండ్లరేవు, కాకర్ల, పాపకొల్లు శివారు ప్రాంతాల్లో కూడా పోలీస్ ఉన్నతాధికారులు పర్యటించారు. ఏదేమైనా ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో అటు పోలీస్‌లు, ఇటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# పోలింగ్ స్టేషన్లను సందర్శించిన అడిషనల్ డిసిపి



ప్రజాపక్షం/ఏన్కూరు : మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో బుధవారం ఏన్కూర్ మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం సందర్శించారు. తూతక్క లింగన్నపేట, కోదండరాంపురం, తిమ్మరావుపేట, సూర్యతాండ, గార్ల ఒడ్డు, అక్కినపురం తండా, రేపల్లెవాడ,భద్రుతండా క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికలు అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు, రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఓటుకు నోటు సమాజానికి చేటు..!

**- ఒక్కో ఓటుకు నాలుగు వేయిల ఖరీదు ?**
**- నిజాయితీని నమ్మేవారు కానరావటం లేదు.**
**- ఎన్నికల సమయంలో తలుపులు బార్లా తెరిచి ఉంచుతున్న ప్రజలు**






ప్రజాపక్షం/పాల్వంచ : నేటి సమాజంలో నోటు లేనిదే ఓటు వేసే పరిస్థితి కానరావటం లేదు. మందులేనిదే దగ్గరకు వచ్చే అవకాశాలు లేవు. ముక్క, చుక్క, నోటు లేనిదే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. చుక్కతెగి పడ్డట్టుగా ఎన్నికల సమయంలో డబ్బు సంచులతో బడాబాబులు గ్రామాలకు చేరుకొంటారు. ఓటర్ల బలహీనతను అడ్డం పెట్టుకొంటారు. మాయమాటలు చెపుతూ మందుతో లొంగదీసుకొని ఓట్లను నోట్లతో కొనుగోలు చేస్తున్నారు. తాత్కాలిక అవసరాలు గట్టెక్కుతాయని ఓటర్లు డబ్బులకు ఆశపడి దేశగతిని మార్చే అత్యంత విలువైన తమ ఓటును పచ్చనోటుకు అమ్ముకొనుచున్నారు. ప్రశ్నించే అవకాశాన్ని స్వయంగా కోల్పోతున్నారు. ఓటును నోటుకు అమ్ముకొనేవాళ్ళు అభివృద్ధి కావాలని అడిగే హక్కును కోల్పోతారు. దీనితో అభివృద్ధికి అందనంత దూరానికి నెట్టివేబడుతున్న పల్లెలు నేటికీ ఉన్నాయనటంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. దీనితో సమాజం తిరోగమన స్థితికి చేరుకొంటుందనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. డబ్బుపెట్టుబడిలేక ఎన్నికల్లో ఖర్చు చేసే స్థాయి లేకపోవటంతో ఎందరో నీతి, నిజాయితీ పరులు, ప్రజాసేవ చేద్దామనే సంకల్పం కలిగిన పలువురు ఎన్నికలకు దూరంగా ఉంటున్నారు. వారి మౌనంతో సమాజంలో ఓటును నోటుతో ఖరీదు చేసేవాడిదే రాజ్యం అవుతున్నది. మంచినీళ్ళ ప్రాయంగా డబ్బును వెదజల్లి ఎన్నికలలో గెలుపొందిన పలువురు ప్రజాప్రతినిధులకు నేటికి తమ నియోజకవర్గ ఎల్లలు కూడా తెలియని పరిస్థితి దాపురించటం ఓటర్ల దారిద్ర్యం. గెలిచే వాడు అభివృద్ధిని పక్కన బెట్టి అడ్డదారిలో తాను ఎన్నికలలో ఖర్చు చేసిన దాన్ని తిరిగి రాబట్టుకోవటానికే ప్రయత్నాలు చేస్తాడు తప్పా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాడనే నమ్మకం లేదు. అభ్యర్థులు పంచే నోట్ల కోసం ఎన్నికల సమయంలో ఓటర్లు రాత్రి వేళలో తమ ఇంటి తలుపులు బార్లా తెరిచిపెట్టుకోవటం వరకు పరిస్థితి వెళ్ళిందంటే డబ్బు ప్రభావం ఓటర్లను ఏ మేరకు ప్రభావితం చేస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా ఎన్నికల అధికారుల కన్నుగప్పి గుట్టుచప్పుడు కాకుండా ముగించేస్తున్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు ఎక్కడా కానరావటం లేదని అది కాగితాలకే పరిమితం అవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశ భవిష్యత్ యువ చేతుల్లోనే ఉందని వారు రాజకీయాల్లోకి రావాలంటూ పిలుపునిచ్చే నాయకులు డబ్బు రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, ఆదర్శవంతమైన రాజకీయాలకు బాటలు వేయాలని కోరుచుకొన్నారు. మండల పరిధిలో సుమారు 600 ఓటర్లు కలిగిన ఓ గ్రామంలో నెలకొన్నముఖాముఖి పోరులో ఇరువురు అభ్యర్థులు తమ గెలుపు కోసం సుమారు రూ. 75 లక్షల వరకు, ఒక్కో ఓటుకు నాలుగు వేయిలకు పై చిలుకు ఖర్చు చేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకొంటున్న ఆ కుటుంబాలు అప్పుడే కుదురుకొనే పరిస్థితితులు లేవని తెలుస్తోంది. గెలిచిన వాడు ఇంట్లో కూర్చొని ఏడుస్తుంటే ఓడిన వాడు వీధిలో ఏడ్చే రోజులు వచ్చాయని పలువురు అనుకోవటం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇలా ఓటును నోటుతో ఖరీదు కట్టే సంసృతికి అడ్డుకట్టవేయాలని, లేకపోతే సమాజం మరింత ప్రమాదంలో పడే రోజులు అతి దగ్గరలోనే ఉంటాయని మేదావులు హెచ్చరిస్తున్నారు. రాజకీయ నాయకులు యువతను ప్రోత్సహించాలి. రాజకీయాల్లోకి తీసుకొనిరావాలి. సమాజ మార్పు కోసం త్యాగం చేయాలి. తమ అనుభవంతో అభివృద్ధికి బాటలు వేయాలి. నోటు రాజకీయాలకు స్వస్తి పలకాలి. అపుడే మెరుగైన సమాజం ఆవిష్కృతమవుతుందని అంటున్నారు.

# సర్పంచ్‌ల గెలుపులో గేమ్‌చేంజర్లు..!

**- అభ్యర్థి ప్రకటన నుంచి ప్రజాక్షేత్రంలోనే**
**- విజయతీరానికి కీలకంగా పనిచేసిన ప్యాకేజీలు**
**- కొన్నిచోట్ల పొత్తులతో విజయం మరికొన్ని చోట్ల పరాజయం**
**- కాంగ్రెస్‌వైపు చూస్తున్న కొందరు సర్పంచ్‌లు**




ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలంలో తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో చిత్ర విచిత్రాలు చోటు చేసుకున్నాయి. బైటికిమాత్రం పొత్తులు పొడిచినట్లు కనిపించిన అవి గ్రామస్థాయిలో తారుమారయ్యాయి. కొన్నిచోట్ల పొత్తులో విజయలు రాగా.. మరికొన్ని చొట్ల పరాజేయాలను చవిచూడాల్సి వచ్చింది. అలాగే సర్పంచ్‌ల గెలుపులో గేమ్‌చేంజర్ల పాత్ర ఎంతో కీలకంగా పనిచేసింది. అదే స్థాయిలో కొందరు అభ్యర్థుల గెలుపులో వారి పాత్ర పరాజేయాలను చవిచూపించింది. బలం మనదే అనుకున్న గ్రామాల్లో దెబ్బ అదుర్స్ అనేలా ప్యాకేజీలు పని చేశాయి. ఈ నేపథ్యంలో గెలిచిన కొందరు సర్పంచ్‌లు అధికార కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు తెలిసింది.

**గెలుపులో గేమ్‌చేంజర్లు...**

21పంచాయతీలకు గాను పల్లెగూడెం, దారేడు రెండు పంచాయతీలు సిపిఐకి ఏకగ్రీవం కాగా 19పంచాయతీలలో ఎన్నికలు జరిగిన సంగతి విధితమే. ఈ ఏకగ్రీవాలు కావడంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ నేతలు పుచ్చకాయల కమలాకర్, లింగ వెంకటనారాయణలు కీలకంగా వ్యవహరించారు. అలాగే అక్కడి పార్టీల నాయకులను సమన్వయం చేయడంలో సంబంధిత పార్టీల ప్రత్యర్థి మండల నేతల తీరుతోను సాధ్యమైంది. ఇక ఎన్నికలు జరిగిన పంచాయతీలలో గేమ్ చేంజర్లు రచించిన వ్యూహాలతో గెలుపుతీరాలకు చేర్చారు. కాంగ్రెస్ వైపనుకున్న కొండాపురాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు తన చతురతతో తమ అభ్యర్థి గెలుపులో కీలకంగా వ్యహరించారు. అలా ఆరెంపులలో జిల్లా కాంగ్రెస్ నేత బండి జగదీష్, చింతపల్లిలో బిఆర్ఎస్ నేత ముత్యం పెద్ద కృష్ణరావు, మాజీ సర్పంచులు ఎంవీ,పాలెంలో మాజీ తుమ్మల సురేష్, తీర్థాలలో తేజావత్ బాలకృష్ణ, తల్లంపాడులో యరసాని శివారెడ్డి, పొన్నెకల్లులో తాటికొండ సుదర్శన్, తనగంపాడులో కేతినేని వేణు, మంగళగూడెంలో కాంగ్రెస్ నేతలు వీరెల్లి అప్పారావు, లింగరాజుతో పాటు వారి శిబిరాలు గేమ్‌చేంజర్లుగా పని చేశాయి. సర్పంచ్‌లుగా గెలుపొందిన పంచాయతీలలో ఓడిపోయిన అభ్యర్థులకు గేమ్‌చేంజర్లుగా భావించిన వారే ఓటమికి కారకులయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే అభ్యర్థులలోని గుణ,గణాలను కొలమానంగా ప్రజలు తీసుకునట్టు తెలిసింది.

**పనిచేసిన ప్యాకేజీలు...**

పంచాయతీ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ పదవికి ఎంతడిమాండ్ ఉందో చెప్పనక్కర్లేదు. ప్రజల భవిష్యత్తు మార్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలో చూపించని తెగువ, పట్టుదల సర్పంచ్ సీటు కోసం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ సారీ ప్యాకేజీల పరపరం గెలుపును సైతం శాసించింది. కామంచికల్లుతో పాటు ఓ మండల స్థాయి నాయకుని ఊరుతో పాటు మరికొన్ని పంచాయతీలలో ప్యాకేజీలు బాగా పని చేసినట్లు తెలిసింది. పోటీ చేస్తున్న అభ్యర్థి శిబిరంలోని కుటుంబాలపై ఫోకస్ పెట్టి, ప్యాకేజీల ద్వారా ఓట్లు సాధించి గెలుపొందినట్టుగా అక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారు. కానీ ఈ ప్యాకేజీల సాంసృతికి సిపిఐ కంచుకోటైన గూడూరుపాడులో బొక్కబోర్ల పడింది. ఇక్కడ సర్పంచ్‌గా పోటీ చేసిన ఓ అభ్యర్థి ఇచ్చిన ప్యాకేజీల గురించి వింటుంటే నోరు వెల్లబెట్టాల్సిన పరిస్థితి ఉంది. కానీ నువ్వా నేనా..అనేలా కొనసాగిన ఓటింగ్ అఖరికి కమ్యూనిస్టుల వైపే వెళ్లింది.

**అధికారం వైపు చూస్తున్న సర్పంచ్‌లు...**

గెలిచిన ఉత్సహం, పూసుకున్న రంగులతో ఉతికిన బట్టలు తడారకముందే కొందరు సర్పంచ్‌లు అధికార కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు సమాచారం. ఇందులో గేమ్‌చేంజర్ల ద్వారా విజయాన్ని సాధించిన సర్పంచ్‌లు ఉండటం గమనర్హం. ఎవరేమనుకున్న కావాలనుకున్న పదవి వచ్చింది. తనకు, గ్రామానికి సార్థకతం కావాలంటే అదే కరెక్ట్ అంటూ వారి సన్నిహితులతో చర్చలు సైతం చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరో ముందడుగేసి మన గెలుపులో ప్రత్యర్థి అభ్యర్థుల పార్టీ సభ్యులిచ్చిన సహకారంతోనే సాధ్యం అయ్యిందనేది పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా పొత్తులతో కొన్ని చోట్ల విజయాలు కైవసం కాగా మరి కొన్ని చోట్ల అపజేయాలను అందించాయి. పొత్తుల మాటున ఓట్లను క్రాస్ చేసినట్లు ఓడిపోయిన అభ్యర్థుల పార్టీల నేతలు నిగ్గుతేల్చినట్లు తెలిసింది. ఇందులో ముందు వరుసలో సిపిఐ పార్టీ ఉందనేది తెలిసింది.

## పార్టీలకతీతంగా అభివృద్ధిపై దృష్టి



ప్రజాపక్షం/చంద్రుగొండ: పార్టీలకతీతంగా పంచాయితీ అభివృద్ధిపై దృష్టి సారిస్తానని నూతనంగా ఎన్నికైన సిపిఐ సర్పంచ్ పి రామలక్ష్మీ య్య, సిపిఐ మండల కార్యదర్శి బుర్ర కేశవులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని సీతాయిగూడెం గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నన్ను గెలిపించిన పంచాయితీ ఓటర్లకు కృతజ్ఞతలు అన్నారు. ఏ పార్టీ మద్దతు లేకుండా ఒంటరిగా సిపిఐ తరపున పోటీ చేసి గెలుపొందామని అన్నారు. సిపిఐకి ప్రజలు బ్రహ్మరథం పట్టి గెలిపించారని ఆనందం వ్యక్తం చేశారు. పంచాయితీ పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. పంచాయితీ పరిధిలో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐతోనే పంచాయితీ అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో వీధిలైట్లు డ్రైనేజీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేపడతామన్నారు. గ్రామ పంచాయితీని ఉత్తమ పంచాయితీగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. అభివృద్ధిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కైన్సిల్ సభ్యులు, గార్లపాడు రామనాథం, మండల కార్యదర్శి బొర్రా కేశవులు సహాయ సహకారాలతో అగ్రగ్రామీగా నిలుపుతామన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ మాయర సర్వేస్, వార్డు సభ్యులు కాక అప్పమ్మ, కేసరి విజయలక్ష్మీ, నాయకులు కనకం ఆంజనేయులు, కేసర రాఘవులు, గంగుల లక్ష్మీ నారాయణ, గంగుల మాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం/పాల్వంచ : మండల పరిధి పాండురాంగాపురం గ్రామంలో వైఆర్‌జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం బుదవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా టిబి, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. 35 మంది కి రక్త పరీక్షలు చేశారు. ఉచిత మందులు పంపిణి చేశారు. అనంతరంవైఆర్‌జికేర్ సూపర్‌వైజర్ కావేరి మాట్లాడుతూ రక్షణ లేని లైంగిక సంభంధాలు, కలుషిత సూదులు, సిరంజిలు, రక్త మార్పిడిలతో హెచ్ఐవి సోకే ప్రమాదం ఉందని తెలిపారు. తద్వారా తల్లిదండ్రుల నుండి పుట్టబోయే పిల్లలకు సంక్రమించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేర్‌లింక్ వర్కర్ రోజా, అమ్మక్క, మొదటి, రెండవ ఏఎన్ఎంలు అరుణ,మంగమ్మ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకావిష్కరణ



ప్రజాపక్షం/పాల్వంచ : నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత సయ్యద్ నషీర్ అహ్మద్ రచించిన అల్లారికి అండగా నిలిచిన ఫజుల్లా ఖాన్ షేక్ మదీనా అనే పుస్తకాన్ని బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్ చేతుల మీదుగా బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ చారిత్రాత్మక అంశాలతో కూడిన రచనలు పరిశోధనలకు, విద్యార్థులకు ఎంతగానో పయోగపడతాయని తెలిపారు. ఇలాంటి పుస్తకాలు సమాజ మార్పునకు దోహదం చేస్తాయన్నారు.మహనీయుల జీవిత చరిత్రలను పుస్తక రూపంలో తీసుకొచ్చి వారి ధైర్యసాహసాలు, త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తున్న రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎస్‌జెకే అహ్మద్, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎండి మంజూర్, ప్రవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు బండి లక్ష్మన్, పాండురంగాపురం పోస్ట్ మాస్టర్ బండి ఎల్లారావు, తెలంగాణ ఉద్యమకారులు బుడగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం కెజిబివిని సందర్శించిన జిసిడిఓ



ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలను జిసిడిఓ రూదీపంకజం బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్‌లోని రిజిస్టర్లను, స్టోర్ రూమ్, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం 10వ విద్యార్థులతో మాట్లాడి బాగా చదవి అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలని సూచించారు. త్వరలోనే పబ్లిక్ పరీక్షలు ఉన్నందున నూటికి నూరుశాతం విద్యార్థులు ఉత్తీరణ సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దానికనుగుణంగా విద్యార్థులు బాగా చదివేలా ధైర్యంచెప్తూ మంచి మార్కులు తెచ్చుకునేలా చూడాలన్నారు. అనంతరం కెజిబివి నందు నెలకొన్న సమస్యలను విద్యార్థులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన నూతన సర్పంచ్‌లు



**శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి**



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్రం రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బుధవారం ఖమ్మంలో క్యాంపు కార్యాలయం నందు వైరా మండలంలో నూతనంగా ఎంపికైన సర్పంచ్‌లు తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన సర్పంచ్‌లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్యరమంలో తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు, విప్పలమడక సర్పంచ్ మేడా హేమచక్రపాణి, సంపత్, కొష్టాల సర్పంచ్ మంచాల విజయలక్ష్మి, స్టేజిపినపాక సర్పంచ్ తన్నీరు కృష్ణారావు, ముసలిమడుగు సర్పంచ్ తడికమళ్ల నాగార్జున్, కొండకొడిమ సర్పంచ్ జెర్రిపోతుల వినోద్‌కుమార్, ఖానాపురం సర్పంచ్ భూక్యా బాలాజి, వల్లాపురం సర్పంచ్ మన్నెం హనుమంతరావు, పాలడుగు సర్పంచ్ గద్దల నర్సింహారావు, లింగన్నపాలెం సర్పంచ్ చెంగల పరశురాం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, దార్న రాజశేఖర్, మిట్టపల్లి నాగి, నర్వనేని అశోక్, కొరివి నర్సింహారావు, చింతనిప్పు శ్రీను, జవ్వాజి నాగరాజు, పొట్టపల్లి శ్రీను, వేల్పుల రామారావు, శీలం శ్రీనివాసరెడ్డి, ఈలప్రోలు వెంకటప్పయ్య, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# తెట్టెలపాడు సర్పంచ్ చిర్రా నరసమ్మ గెలుపులో యువకులదే కీలకపాత్ర

**- ఘనంగా బిఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ**





**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తెట్టెలపాడు గ్రామంలో ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిర్రా నరసమ్మ 551 ఓట్ల మెజార్టీతో గెలిపిచినందుకు ఆ గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిళ్ళగిరి ధనుంజయ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. బుధవారం తెట్టెలపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. డిజె సౌండ్ సిస్టం, డప్పునృత్యాలతో, మహిళల కోలాటంతో భారీ జన సంద్రోహం మధ్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బిళ్ళగిరి ధనుంజయ్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం తర్వాత తెట్టెలపాడు ప్రజలు స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నారని, బిఆర్ఎస్ అభ్యర్థి చిర్రా నరసమ్మను గెలిపించటంలో ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేశాని ముఖ్యంగా యువత ఎంతోతమ శక్తివంచన లేకుండా కృషి చేశారని ఆయన తెలిపారు. సుమారు 40 సంవత్సరాలుగా గ్రామాన్ని పాలించిన గత పాలకుల కబంధ హస్తాల నుండి ప్రజలు చరమగీతం పాడారని, గ్రామాభివృద్ధికి పాటుపడే అభ్యర్థి చిర్రా నరసమ్మను తమ సర్పంచ్‌గా ఎన్నుకున్నారని, కేవలం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గం పనిచేస్తుందని,, కులమతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ చిర్రా నరసమ్మను దీవించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు ఉపసర్పంచ్ చామకుమారి రాజు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పరికిపల్లి చంద్రశేఖర్, నాయకులు చిర్రా కృష్ణయ్య, గుంటి పుల్లయ, రెడ్డిమల్ల నరేందర్. ఏపూరి నారాయణరావు, బిళ్ళగిరిర వెంకటేశ్వర్లు, పోట్ల లక్ష్మీ నారాయణ, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, వంగూరు వీరస్వామి,, మహిళలు

# ఎన్నికల్లో హస్తం హవా

**-కాంగ్రెస్ అభ్యర్థులు 14 మంది**
**-కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు ముగ్గురు..**
**బీఆర్ఎస్ నలుగురు**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మండలంలో మొత్తం 21 పంచాయతీలు కాగా మూడు ఏకగ్రీవం కాగా బుధవారం 18 పంచాయితీలకు ఎన్నికలు జరిగాయి.. వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు 12 మంది కాగా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు ముగ్గురు, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు ఐదుగురు విజయం సాధించారు. వాళ్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. గంగారం (కాకర్ల రేవతి, కాంగ్రెస్), తుంబూరు ( కూసంపూడి వీరబాబు, కాంగ్రెస్ రెబల్ ), కాకర్లపల్లి (ఫలితం రాలేదు), కిష్టారం (నరుకుళ్ళ రాజేశ్వరి, కాంగ్రెస్), బుగ్గపాడు (బొడ్డు రోజాలక్ష్మి బీఆర్ ఎస్), పాకలగూడెం (ధారావత్ సునీత, కాంగ్రెస్), రేజర్ల (భీమిరెడ్డి అరుణ, కాంగ్రెస్), సదాశివునిపేట( చాట్ల దుర్గ, కాంగ్రెస్), గౌరీగూడెం (అయినంపూడి శ్రీనివాసరావు కాంగ్రెస్), నారాయణపురం (తెల్లూరి లక్ష్మి ), కొత్తూరు (కోటా కృష్ణ, కాంగ్రెస్), సిద్ధారం (తోటకూర మధు, బీఆర్ఎస్), తాళ్ళమడ (సిరికొండ వంశీ బీఅర్ఎస్), బేతుపల్లి (దొడ్డా రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ రెబల్), కిష్టాపురం (తాటిచర్ల భాను ప్రకాష్, బీఆర్ఎస్), రుద్రాక్షపల్లి (పాయం నాగేంద్రబాబు, కాంగ్రెస్ ), యాతాలకుంట (తాటి ఈశ్వరి, కాంగ్రెస్), రేగళ్ళపాడు (వడ్డంగి రవీంద్ర, బీఆర్ఎస్,), రామ గోవిందాపురం ( మందపాటి మౌనిక రెడ్డి, కాంగ్రెస్), చెరుకుపల్లి (పొట్టా బాబు రావు, కాంగ్రెస్ రెబల్ ), రామానగరం, (ఒంటెద్దు వెంకటమ్మ కాంగ్రెస్), గౌరిగూడెం (తోటకూరి అనూష, కాంగ్రెస్) ఎన్నికయ్యారు. మండలంలోని తుంబూరు, బేతుపల్లి, గంగారం, కాకర్లపల్లి పంచాయతీల్లో కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్ నడుమ హోరాహోరీగా పోరు నడిచింది. విజేతలకు లభించిన ఓట్ల వివరాలు తెలియాల్సి ఉంది.

# స్పెషల్ ఆఫీసర్ అక్రమ టెర్మినేషన్‌ను ఎత్తివేయాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం రఘునాథపాలెంలో స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న లతను శాశ్వతంగా విధుల నుంచి తొలగించడాన్ని పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్టా శేఖర్‌రావు, ఆర్. రంగారావు లు ఒక ప్రకటనలో బుధవారం తీవ్రంగా ఖండించారు. కెజిబివిలలో పని చేస్తున్న సిఆర్‌పిలు, పిజిసిఆర్‌టిలు, స్పెషల్ ఆఫీసర్లు అరకొర వేతనాలతో పని చేస్తున్నారన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి వరకు విధులు నిర్వహిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం నుంచి నిధులు సకాలంలో రాకపోయినా వారి సొంత వేతనాలతో విద్యార్థులకు సేవలు అందిస్తున్నారన్నారు. చిన్న చిన్న కారణాలతో అధికారులు ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం అందించి రఘునాథపాలెం కెజిబివిలో పని చేస్తున్న లతను విధుల నుంచి తొలగించడం సరైంది కాదన్నారు. 15 ఏళ్ల నుండి ఎస్‌వోగా విధులు నిర్వహిస్తున్న లతను తొలగించడం అన్యాయమని వెంటనే శాశ్వత తొలగింపును ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఘనంగా పెన్షనర్స్ డే



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :**జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగరంలోని నాలుగు శాఖల ఆధ్వర్యంలో బుధవారం రోటరీనగర్‌లోని రాజరాజేశ్వరి ఆలయం ఫంక్షన్ హాల్‌లో పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించారు. బసవరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సుబ్బయ్య, తాళ్లూరి వేణు లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల హక్కులను హరిస్తూ అనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. పెన్షనర్స్ డేకు మూల పురుషుడైన డిఎస్ నకార సాధించిపెట్టిన పెన్షన్ హక్కులను కాలరాస్తున్నారన్నారు. నకార జరిపిన న్యాయ పోరాటాన్ని నేడు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ హక్కును కాపాడాలని పార్లమెంటులో ఆమోదించిన ఫైనాన్స్ బిల్లును రద్దు చేసి పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీయ్యవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు పెన్షనర్ల సమస్యలను తెలియజేయాలని కోరుతూ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్. వెంకటనారాయణ, ఎస్. పూర్ణచందర్‌రావు, సాంబశివరావు, దుర్గాదేవి, జనార్థన్, జానయ్య, ఖాజామోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాదాత కిలారు కోటేశ్వరరావు మృతి



**ప్రజాపక్షం/ బోనకల్ :** పుష్కరకాలం పాటు ఒక గ్రామంలో నివాసం ఉండి గ్రామానికి చెందిన సుమారు 50మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కిలారు కోటేశ్వరరావు(85) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈసందర్భంగా పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. సుమారు 50 సంవత్సరాల క్రితం ఆళ్లపాడు గ్రామంలో కనీసం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు లేని రోజుల్లో కిలారు కోటేశ్వరరావును ప్రభుత్వం ఆ గ్రామానికి బదిలీ చేసింది. మారుమూల గ్రామంగా ఉన్న ఆళ్లపాడులో అటవీక రాజ్యం నడుస్తున్న రోజుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎవరు సాహసించి పనిచేయని పరిస్థితి ఉంది. అటువంటి పరిస్థితుల్లో గ్రామంలో విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని కంకణం కట్టుకున్న కిలారు కోటేశ్వరరావు గ్రామంలో ఇంటిని అద్దె తీసుకుని తన కుటుంబంతో 12 సంవత్సరాల నివాసం ఉండి సుమారు 50మంది విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిద్దారు. తమ గురువు దార్శనికుడు కిలారు కోటేశ్వరరావు మృతికి ఆయన శిష్యులు మాజీ సర్పంచ్ పారా లక్ష్మి నారాయణ, ఎంపిటిసి పారా వెంకటమోహన్‌రావు, సీనియర్ జర్నలిస్టు పారా శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగి పారా నారాయణ, వేముల నర్సింహారావు, షేక్. బుడన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మంద రామారావు, చావా చోళేశ్వరరావు, చావా పద్మ, పారా రమాదేవి తదితరులు నివాళులర్పించారు. తాము విద్యాపరంగా ఎదగటానికి కిలారు కోటేశ్వరరావు ఎంతో కృషి చేశారని, ఆయన మృతి తమకు తీరని లోటన్నారు. కిలారు కోటేశ్వరరావుకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉండగా వారిలో ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉన్నారు. జూన్ 30 2022 కిలారు కోటేశ్వరరావు పదవీవిరమణ పొంది నాటి నుండి ఖమ్మంలో కుమారుడు వద్ద ఉంటూ మంగళవారం మృతి చెందారు.

# ఓటు వేసి వస్తూ గుండెపోటుతో మృతి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుని ఇంటికి వెళ్తున్న నాగులవంచ సత్యనారాయణ (65) గుండెపోటుకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే సత్తుపల్లి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# పాము కాటుతో విద్యార్థి మృతి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గొల్లపూడి గ్రామంలో పాము కాటుతో విద్యార్థి పసుపులేటి గోపి(18) మృతి చెందాడు. పసుపులేటి గోపి ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఇంట్లో ఆవరణ శుభ్రం చేస్తున్న క్రమంలో పాముకాటు వేయడంతో గమనించిన గోపి కుటుంబ సభ్యులతో చెప్పి గ్రామంలోని ఆర్‌ఎంపి వద్దకు వెళ్లాడు. అక్కడ ఫస్ట్ ఎయిడ్ చేసి వైరా తరలించారు. ఈ క్రమంలో హాస్పిటల్‌కి వచ్చిన గోపి అప్పటికే మరణించాడు. గోపి మరణంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# డ్రోన్ ద్వారా తక్కువ ఖర్చుతో లాభదాయక వరి సాగు



## -జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ ద్వారా విత్తనాలు మందులు పిచికారి చేయడంతో లాభదాయకమైన వరి సాగు చేయవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలంలో సోంపల్లి గ్రామంలో డ్రోన్ సాంకేతికత ద్వారా నేరుగా వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డ్రోన్ ద్వారా వరి విత్తనాల వెదజల్లే ప్రక్రియను ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే తక్కువ ఖర్చుతో లాభదాయకంగా వరి సాగు చేయవచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా వరి విత్తనాలను నేరుగా వెదజల్లడం, అలాగే గడ్డి మందులు, పురుగుమందులను పిచికారీ చేయడం ద్వారా కూలీ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా సమయం ఆదా కావడంతో పాటు పంట స్థాపన సమానంగా జరిగి మంచి దిగుబడులు సాధించవచ్చని అన్నారు. రైతులు ఈ విధమైన ఆధునికి పద్ధతులను స్వీకరించి వ్యవసాయంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి భరత్ మాట్లాడుతూ డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే విధానంలో సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే తక్కువ విత్తనాలు సరిపోతాయని, దీంతో విత్తన వ్యయం తగ్గుతుందని వివరించారు. ఈవిధానం ద్వారా సాగు ఖర్చులు కూడా గణనీయంగా తగ్గడంతో పాటు రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా రైతులు డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే ప్రత్యక్ష ప్రదర్శనను వీక్షించి, ఈ ఆధునిక సాంకేతికత ప్రయోజనాలపై అవగాహన పొందారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రోన్ వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం రైతుల్లో ఆధునిక సాంకేతికతపై నమ్మకాన్ని పెంచి, తక్కువ ఖర్చుతో లాభదాయకమైన వరి సాగుకు దోహదపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి శివ, ఏడిఏ తాతా రావు, శంకర్, సోంపల్లి గ్రామానికి చెందిన అధికారులు, సిబ్బంది, సుమారు 80 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# మూడవ విడత ప్రశాంతం

### -88.84 శాతం పోలింగ్ నమోదు

### -తల్లాడలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మూడవ విడతలో ఏడు మండలాల పరిధిలోని 168 గ్రామ పంచాయతీలకు, 1372 వార్డులకు ఎన్నికలు నిర్వహించగా మొత్తం 88.84 శాతం పోలింగ్ నమోదైంది. ఏన్కూరు మండలంలో 89.50 శాతం, కల్లూరు మండలంలో 90.72 శాతం, పెనుబల్లి మండలంలో 88.98 శాతం, సత్తుపల్లి మండలంలో 87.36 శాతం, తల్లాడ మండలంలో 88.14 శాతం, వేంసూరు మండలంలో 90.63 శాతం పోలింగ్ నమోదైంది. మూడవ విడతలో 2,43,983 మంది ఓటర్లకు గాను 2,16,765 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తల్లాడ మండలం పినపాక జెడ్పిహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో బందోబస్తును అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు పరిశీలించారు. కల్లూరు, తల్లాడ, వియం బంజర మండలాల్లో పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డిసిపి ప్రసాదరావు సందర్శించా రు. పోలింగ్ కేంద్రాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పంచాయతీ ఎన్నికలు పరిసమాప్తం



### - మొత్తంగా 78.74 శాతం నమోదు
### - అంతా ప్రశాంతం
### - తుది విడతలో 84.67 శాతం పోలింగ్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో గ్రామపంచాయితీ ఎన్నికల హడావిడి పరి సమాప్తమైంది. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. తొలివిడత ఈనెల 11వ తేదిన నిర్వహించగా, మలివిడత 14వ తేది, తుది విడత బుధవారం 17వ తేది నాడు జరిగాయి. మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్ని చర్యలు తీసుకోగా, ఎస్పి నేతృత్వంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. నూతనంగా ఎంపికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఈనెల 22న పదవీబాధ్యతలు స్వీకరించనున్నారు.

**జిల్లా మొత్తంగా 78.74 శాతం :**

స్థానిక సమరానికి సంబంధించి ఇప్పటి వరకు జరిగిన మూడు విడతల్లో మొత్తం 78.74 శాతం ఓట్లు పోలయ్యాయి. జిల్లాలోని భద్రాచలం, కొత్తగూడెం డివిజన్లలో 630539 మంది ఓటర్లు ఉండగా, 492527 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. జిలాల్లో అత్యల్పంగా భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో 71.79 శాతం ఓటింగ్ నమోదైంది. అదే విధంగా మండలాల వారీగా చూస్తే అత్యధిక ఓట్లు ఉన్న భద్రాచలం మండలంలో 48.87 శాతం అత్యల్ప ఓటింగ్ నమోదైంది.

**3వ విడతలో మండలాల వారీగా పోలైన ఓట్ల వివరాలు, శాతం**

| | | |
|---|---|---|
| 1 ఆళ్లపల్లి | 88.09 శాతం | 8205 (9314) |
| 2 గుండాల | 86.25 శాతం | 10429 (12092) |
| 3 జూలూరుపాడు | 88.71 శాతం | 21700 (24462) |
| 4 లక్ష్మీ దేవిపల్లి | 80.86 శాతం | 24913 (30811) |
| 5. సుజాతనగర్ | 89.32 శాతం | 12146 (13598) |
| 6. టేకులపల్లి | 86.47 శాతం | 36376 (42068) |
| 7 ఇల్లెందు | 80.65 శాతం | 34461 (42729) |
| **మొత్తం** | **84.67 శాతం** | **148230(175074)** |

**తుది విడతలో 84.67 శాతం...**

మూడో విడత ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని ఆళ్లపల్లి, గుండాల జూలురుపాడు, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, టేకులపల్లి, ఇల్లెందు మండలాల్లో జరగగా మొత్తం 84.67 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం 175074 ఓట్లు ఉండగా, 148230 ఓట్లు పోలయ్యాయి.

# జనం మెచ్చారు.. జేజేలు పలికారు...

### అఖిలపక్షాన్ని ఢీ కొట్టిన స్వతంత్ర అభ్యర్థి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామ ఓటర్లు మరొక్కసారి ఆలోచన చేసి ఇతరులకు అవకాశం ఇవ్వకుండా, అభ్యర్థుల అనుమానానికి తావు లేకుండా, కక్షలకు, ఘర్షణలకు వెళ్లకుండా జనం మెచ్చి ఉంగరం గుర్తు స్వతంత్ర అభ్యర్థి ఆంగోతు రామారావుకి జేజేలు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయడం గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలలో భాగంగా మండలం లోని వెంగన్నపాలెం గ్రామ పంచాయతీకి 17న ఎన్నికలు జరగగా అధికార పార్టీ, అఖిల పక్షం బలపరిచిన అభ్యర్థి ఎదల్లపల్లి కళావతి, స్వతంత్ర అభ్యర్థి ఆంగోతు రామారావు లు ఇద్దరు పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచి గ్రామ ప్రజల వద్దకు తమ యొక్క అదృష్టాన్ని వెంగన్నపాలెం గ్రామ ఓటర్లు ఓక్కసారి ఆలోచన చేసి ఇతరులకు అవకాశం ఇవ్వకుండా అభ్యర్థుల అనుమానానికి తావు లేకుంటా, కక్షలకు, ఘర్షణలకు వెళ్లకుండా జనం మెచ్చి ఆంగోతు రామారావు వైపే జేజేలు పలికారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలని పొంగులేటిని కలిసిన ఖమ్మం జిల్లా డిడియన్ అర్చక సంఘం



**ప్రజాపక్షం/కూసుమంచి:** మంత్రి క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ ఆధ్వర్యంలో డిడియన్ అర్చకుల బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 7వేల మంది దూప దీప నైవేద్యం అర్చకులకు ఉద్యోగ భద్రత కలిపించేలా చట్ట సవరణ చేయాలని వినతి పత్రంలో కోరారు. అర్చకులకు ఆరోగ్య భీమా కల్పించి అర్చక కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అర్హత పొందిన దేవాలయాలకు దూప దీప నైవేద్యాలు అందించాలని కోరారు. గత నాలుగు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, సుమారు 2626 మంది అర్చకులకు వెంటనే వేతనాలు విడుదల అయే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవజ్జల ప్రసాద్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవాచార్యులు, వివిధ మండలాల అధ్యక్షులు కెఆర్‌కె శాస్త్రీ, స్వామినాథన్, బి రవికుమార్ శర్మ, మండల కార్యదర్శులు ఎన్ ఉదయ్ శర్మ, బి ఉమేష్ శర్మ, అర్చకులు డి నవీన్, సంగమేశ్వర ప్రసాద్ శర్మ, సుందర్ కుమార్ చార్యులు, బి రామకృష్ణ శర్మ, బి రాధాకృష్ణ శాస్త్రి, రంగబాలాజీ, అప్పలచార్యులు, సుబ్రహ్మణ్యం శర్మ, చిలుకూరి నాగమూర్తి, నరేంద్ర చారి, తదితర అర్చకులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ మండలంలో పోలింగ్ ప్రశాంతం

### మూడు స్థానాల్లో సత్తా చాటిన సిపిఐ



**ప్రజాపక్షం/సుజాతనగర్:** సుజాతనగర్ మండలంలో గురువారం మూడో విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 13 గ్రామపంచాయతీలుగాను టు ఇంక్లెన్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం కాగా మండలంలో మొత్తం 110 వార్డులకు గాను 30 వార్డులు ఏకగ్రీవం కాగా 80 వార్డులకు 12 గ్రామ పంచాయతీలకు గురువారం ఓటింగ్ జరిగింది. 102 పోలింగ్ స్టేషన్లో 13,598 మంది ఓటర్లు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ప్రారంభమైన పోలింగ్ 9 గంటలకు 28,2శాతం పోలింగ్ నమోదయింది. 11 గంటలకు 70.3 పోలింగ్ నమోదు అయింది. మధ్యాహ్నం ఒంటిగంటకు 89% పోలింగ్ నమోదయింది. మొత్తం 12,146 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో పురుషులు 6,028 ఉండగా, మహిళలు 6,117 మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓటర్లు వివిధ పార్టీల రాజకీయ నాయకులతో సందడి నెలకొంది. నాయకులతో పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం వరకు వాహనాలు, ప్రజలు గుంపులుగా ఉండకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుం చి రాజకీయ నాయకుల్లో ఉత్కంఠ మొదలైంది. ఎవరు గెలుస్తారని అంచనాలపై ఎ దురు చూశారు. సీతంపేట సిపిఐ సర్పంచ్ గరిక ఉపేందర్, కోయగూడెం సిపిఐ సర్పంచ్ అభ్యర్థిగా మాలత్ రామనాథం గెలుపొందగా సిపిఐ స్థానాన్ని టూ ఇంక్లెన్ గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా సిపిఐ కైవసం చేసుకోవడంతో మండలంలో సిపిఐ మూడు స్థానాలని దక్కించుకుంది. రాఘవపురం గరిక సీతామహాలక్ష్మి, గరీబ్ పేట పూసం దివ్య తేజ, సర్వారం భూక్య సునీత, కొత్త అంజనాపురం, వజ్జా రామారావు, పాత అంజనాపురం ఎట్టి నిర్మల సింగభూపాలెం కిన్నెర వెంకన్న, జామల తండా శారద, మాల బంజర నాగలక్ష్మి, స్టేషన్ బేతంపూడి శ్రీకాంత్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందగా మొత్తం తొమ్మిది స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాలతో సుజాతనగర్ ఎస్ఐ మాలోతు రమాదేవి బందోబస్తు నిర్వహించారు.

# సత్తుపల్లిలో 87.36 శాతం పోలింగ్ నమోదు

### -27,731 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు..

### -పురుషులు 14,389, మహిళలు 13,342





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మండలంలో బుధవారం నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో 87.36 శాతం పోలింగ్ నమోదయింది. మొత్తం 28,371 మంది ఓటు హక్కు వినియోగించుకోగా ఇందులో మహిళలు 14,689 పురుషులు 13,,681మంది ఉన్నారు.. మధ్యాహ్నం గం.1.00 వరకు పోలింగ్ సాగింది.. మొత్తం 21 పంచాయతీలకు గానూ మూడు పంచాయతీలు రామానగరం, రామగోవిందా పురం, నారాయణపురం పంచాయతీలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఏకగ్రీవమైన సంగతి తెలిసిందే.. ఎన్నిక జరిగిన 18 పంచాయతీల్లో మెజార్టీ పంచాయతీలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది..

# మీ విజయం అపూర్వం

-ఇబ్బందులను అధిగమించి గెలిచారు
-రాబోయే ఎన్నికల్లోనూ సత్తా చాటాలి
-నూతన సర్పంచ్‌లను సన్మానించిన మాజీ మంత్రి పువ్వాడ





**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండలంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున గెలుపొందిన సర్పంచ్‌ల విజయం అపూర్వమైనదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, ఇబ్బందులకు గురి చేసినా వెనకడకుండా పోరాడి గెలిచినందుకు నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మొదటి విడతలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రఘునాథపాలెం మండలంలో విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని బుధవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన 11 మంది బిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, ఇబ్బందులకు గురి చేసినా నాయకులు, కార్యకర్తలు పోరాడి విజయం సాధించారన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు కూడా సిద్ధంగా ఉండాలన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి అత్యధిక స్థానాలను గెలుచుకోవాలని మీకు అండగా ఎల్లవేళల ఉంటానని ఎవరి బెదిరింపులకు భయపడవద్దని తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు కొంటెముక్కుల వెంకటేశ్వర్లు, పోట్లపల్లి రమాదేవి, బానోత్ సునీత, మాలోత్ జ్యోతి, గుగులోత్ మూర్తి, నునావత్ పెంట్యా, మాలోత్ సుశీల, జర్పుల సౌందర్య, జర్పుల రవీందర్, భూక్యా సరిత, తేజావత్ శంకర్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరునాయక్, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఆర్‌జెసి కృష్ణ, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, మాజీ సర్పంచ్‌లు మాధంశెట్టి హరిప్రసాద్, మెంటెం రామారావు, చెరుకూరి ప్రదీప్, నాయకులు మందడపు నర్సింహారావు, మందడపు మాధవరావు, పిన్ని కోటేశ్వరరావు, పోట్లపల్లి రాజా, తాతా వెంకటేశ్వర్లు, కుతుంబాక నరేష్, యాసా రామారావు, చెన్నబోయిన సైదులు, తుమ్మలపల్లి మోహన్‌రావు, వల్లభనేని వెంకటప్పారావు, రవిప్రకాష్, భాస్కర్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో బిఆర్ఎస్ హవా


















**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో స్థానిక సమరంలో భాగంగా బుధవారం జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ 11 ఇండిపెండెంట్ 4, కాంగ్రెస్ నాలుగు స్థానాల్లో గెలవగా చెన్నూరు, చిన్న కోరు కొండి స్థానాలు ఫలితాలు లెక్కింపు జరుగుతూఉంది. బుధవారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటగా కాంగ్రెస్ ఢీలా పడిపోయింది. చంద్రుపట్ల కాటమనేని విజయలక్ష్మి, బీఆర్ఎస్, గోకవరం, గుగులోతి శ్రీను, టిఆర్ఎస్, కొర్లగూడెం, ఇండిపెండెంట్ మోదుగు నాగజ్యోతి, లక్ష్మీ పురం భూక్య రవీంద్ర కాంగ్రెస్, లింగాల వేము కృష్ణ బిఆర్ఎస్, మర్లపాడు రాచబంటి చిన్నకృష్ణ, బిఆర్ఎస్, ముచ్చవరం శీలం కోటేశ్వరి, కాంగ్రెస్, ముగ్గు వెంకటాపురం బేబీ స్వరాజ్య లక్ష్మి వడ్లమూడి, బి ఆర్ఎస్, ఓబుల్ రావు బంజర్ మాలోత్ అనురాధ కాంగ్రెస్, పాయపూరు కోలేటి శ్రీను బిఆర్ఎస్, పేరువంచ కీసర నిర్మల, పోచవరం కట్టా ధనమ్మ టిఆర్ఎస్, రఘునాథ గూడెం కుక్క సుధారాణి, కాంగ్రెస్, తెలగవరం ఎల్లమందల విజయ లక్ష్మి, ఇండిపెండెంట్, తాళ్ళూరు వెంకటాపురం నాయుడు వెంకట కృష్ణ, బిఆర్ఎస్, యజ్ఞ నారాయణపురం టిఆర్ఎస్ కంచ పోగు సుజాత, ఎర్రబోయినపల్లి కోటూరు శ్రీనివాసరావు, బి.ఆర్.ఎస్, పెద్ద కోరు కొండి దేవరపు నాగమణి అధికారికంగా ప్రకటించారు.

# సింగరేణి మండలంలో ఎన్నికైన సర్పంచ్‌లు వీరే..









**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలో మొత్తం 41 గ్రామ పంచాయితీలకు ఎలక్షన్ జరపక దాంట్లో ఆరు గ్రామ పంచాయితీలో ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవమైన గ్రామ పంచాయితీలో కొత్త తండా, కొత్త కమలాపురం, గిద్దవారిగూడెం, వెంకటియాతండా, బోటితండా గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం అయ్యాయి. అదే విధంగా గుంపుల గూడెం సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ కృష్ణవేణి కాంగ్రెస్ పార్టీ, రావోజీ తండ సర్పంచ్ అభ్యర్థి భూక్య బాలు కాంగ్రెస్ పార్టీ, విశ్వాధనపల్లి సర్పంచ్‌గా ఇస్లావత్ రాజు కాంగ్రెస్ పార్టీ, తొడితగూడెం బానోతు ప్రియాకం బిఆర్ఎస్ పార్టీ, గంగారం తండా సర్పంచ్‌గా ఎన్ కిరణ్ బిఆర్ఎస్ పార్టీ, గేటుకారేపల్లి సర్పంచ్‌గా పూసం ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ, నానునగర్ తండా సర్పంచ్ గా మాలోత్ విజయ కుమారి కాంగ్రెస్ పార్టీ, కోమట్లగూడెం సర్పంచ్‌గా ఎర్రిపోతు జయసుధ కాంగ్రెస్ పార్టీ, అప్పాయిగూడెం సర్పంచ్‌గా దండు ప్రవీణ్ స్వతంత్ర అభ్యర్థి, మంగలితండా సర్పంచ్‌గా ధరావత్ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ, గుట్టకింద గుంపు సర్పంచ్‌గా ఉండం రాఘవులు కాంగ్రెస్ పార్టీ, పోలంపల్లి సర్పంచ్ ధరావత్ హేమలత కాంగ్రెస్ పార్టీ, రేగులగూడెం సర్పంచ్‌గా ఈసం మోతి వీరస్వామి కాంగ్రెస్ పార్టీ, చీమలపాడు సర్పంచ్‌గా మాలోత్ లలిత కాంగ్రెస్ పార్టీ, మాణిక్యారం సర్పంచ్‌గా భూక్యా పద్మ కాంగ్రెస్ పార్టీ, పాటిమీదగుంపు సర్పంచ్‌గా గుగులోత్ సుజాత కాంగ్రెస్ పార్టీ, పాతకమలాపురం సర్పంచ్‌గా తేజావత్ బాబురావు కాంగ్రెస్ పార్టీ, పేరుపల్లి సర్పంచ్‌గా బానోత్ పద్మావతి కాంగ్రెస్ పార్టీ, గేటురేలకాయలపల్లి సర్పంచ్‌గా కేలోతు మంగమ్మ కాంగ్రెస్ పార్టీ, గాదెపాడు సర్పంచ్‌గా భూక్య రంజిత్ కాంగ్రెస్ పార్టీ, మోట్లగూడెం సర్పంచ్‌గా పొడుగు పెంటయ్య కాంగ్రెస్ పార్టీ, బాజుమల్లాయిగూడెం సర్పంచ్‌గా కోరం కోటమ్మ సిపిఐ, సీతారాంపురం సర్పంచ్‌గా మూడు కిషోర్ కాంగ్రెస్ పార్టీ, కొమ్ముగూడెం సర్పంచ్‌గా కల్తీ భద్రయ్య స్వతంత్ర అభ్యర్థి, మాదారం సర్పంచ్‌గా అజ్మీరా ఉమారాణి కాంగ్రెస్ పార్టీ, సూర్యతండా సర్పంచ్‌గా భానోత్ రాందాస్ కాంగ్రెస్ పార్టీ, బజ్జతండా సర్పంచ్‌గా వాకుడోత్ హన్మంతరావు, రేలకాయలపల్లి సర్పంచ్‌గా తేజావత్ శిరీష కాంగ్రెస్ పార్టీలు సర్పంచ్‌లుగా గెలుపును అధికారికంగా ప్రకటించారు. కాగా మిగిలిన గ్రామ పంచాయితీలకు రిజల్ట్ రావాల్సి ఉంది.

## పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ 22, బిఆర్ఎస్ 8

**ప్రజాపక్షం/పెనుబల్లి:** మూడవ విడత రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు పెనుబల్లి మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో పెనుబల్లి మండలంలో గల 33 పంచాయితీలలో కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 8 దక్కించుకున్నాయి. 33 పంచాయితీలలో గౌరారం ఒక పంచాయతీ కోర్టు ఆదేశాలతో నిలిచి పోగా గంగాదేవిపాడు మాలోతు రాధాకృష్ణ (కాంగ్రెస్), పాత అగ్రహారం (కాంగ్రెస్) ఈ రెండు పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. 30 పంచాయితీలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించి తీర్పునిచ్చారు. రామచంద్రపురం షేక్ రిజ్వానా కరిముల్లా (కాంగ్రెస్), ఏరుగట్ల వగ్గెలశిరీషా (బిఆర్ఎస్), లంకపల్లి మాచినేని రాజ చంద్రశేఖరరావు(కాంగ్రెస్), కొత్తలంకపల్లి వడ్డెగ వెంకటేశ్వరావు (కాంగ్రెస్ రెబల్), మండలపాడు గాయం రమేష్ (కాంగ్రెస్), రామచంద్రరావు బంజర్ (బిఆర్ఎస్ ), వి ఎం బంజర్ భూఖ్య ప్రసాద్ (కాంగ్రెస్), పెనుబల్లి బానోతు పాప (బిఆర్ఎస్), ఎడ్ల బంజర్ రాజిని రాంబాబు(కాంగ్రెస్), భవనపాలెం సోడె విజయలక్ష్మి (బిఆర్ఎస్), పార్థసారథి పురం మిడియం ఆదినారాయణ (కాంగ్రెస్), లింగగూడెం పద్దం రత్నకుమారి (కాంగ్రెస్), కరాలపాడు కన్నెకంటి తేజస్విని (కాంగ్రెస్), ముత్తగూడెం గూడూరు కృష్ణా రెడ్డి (బిఆర్ఎస్), తెలగారం కొప్పుల రామకృష్ణరాజు (కాంగ్రెస్), బ్రాహ్మలకుంట బానోతు తులసమ్మ ( కాంగ్రెస్ ) తాళ్లపంట నారపోగు శారదా (బిఆర్ఎస్), కీసరి శ్రీ శైలజ (కాంగ్రెస్), కుప్పెనకుంట్ల నరుమళ్ళ వెంకటేశ్వరావు (కాంగ్రెస్), పాత కుప్పెనకుంట్ల కొప్పుల రమాదేవి (కాంగ్రెస్), తుమ్మలపల్లి ఆంబోజు బుడ్డియ్య(కాంగ్రెస్), బయన్నగూడెం దొంతు సత్యవతి (కాంగ్రెస్), కొత్త కారాయిగూడెం కలసాని తిరుపతమ్మ (బిఆర్ఎస్), పాత కారాయి గూడెం వంకాయలపాటి వెంకటేశ్వరావు (కాంగ్రెస్), కేఎం బంజర్ కొంగల రాంబాబు(బిఆర్ఎస్), గణేష్ పాడు పులిపాక మంగ (కాంగ్రెస్), అడవి మల్లెల మందడపు లీలావతి (బిఆర్ఎస్), కొండ్రుపాడు గరిమళ్ళ వెంకటేశ్వరరావు(కాంగ్రెస్) కె. డబ్ల్యు చౌడవరం కణితి చంద్రావతి (కాంగ్రెస్), సూరయ్య బంజర తండా ఇస్లావత్ వీరన్న (కాంగ్రెస్ రెబల్) పంచాయతీలకు సర్పంచులుగా విజయం సాధించారు.

## జగన్‌పై చంద్రబాబు గెలుపు

-పంచాయతీ ఎన్నికల్లో తమాషా



**ప్రజాపక్షం/ ఖమ్మం :** జగన్, చంద్రబాబు గురించి దేశ రాజకీయాల్లో తెలియని వారు ఉండరు. వీరిద్దరు రాజకీయ ప్రత్యర్థులు. ఒకరు నాల్గవ సారి ముఖ్యమంత్రి అయిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కాగా మరొకరు మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వీరిద్దరు పంచాయతీ ఎన్నికల్లో తలపడటం ఏమిటనుకుంటున్నారా నిజమే. కాకపోతే ఇదే పేర్లు కలిగిన ఇద్దరు వ్యక్తులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం గుండ్లరేవు పంచాయతీలో తలపడ్డారు. ఇద్దరు కాంగ్రెస్‌లోని చేరో వర్గం పక్షాన నిలబడ్డారు. అయితే ఈ ఎన్నికల్లో బానోత్ జగన్‌పై భూక్యా చంద్రబాబు విజయం సాధించారు. ఈ పేర్లు కలిగిన వ్యక్తులు పంచాయతీ ఎన్నికల్లో తలపడటం జగన్‌పై చంద్రబాబు గెలవడం చర్చనీయాంశమైంది.

## సింగరేణికి అన్యాయం చేయాలని చూస్తే సహించం

- సంస్థలోకి ప్రైవేటు కంపెనీలను అడుగుపెట్టనివ్వం
-విలేకరుల సమావేశంలో వాసిరెడ్డి, కొరిమి




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రభుత్వం చేపడుతున్న బొగ్గు బ్లాక్ వేలంలో సింగరేణి బొగ్గు పరిశ్రమకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని, ఎట్టి పరిస్థితుల్లో సంస్థను పరిరక్షించుకుంటామని ఏఐటియూసి అధ్యక్ష, కార్యదర్శి సింగరేణి గుర్తింపు సంఘం నేతలు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి బాలరాజు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శేషగిరి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.మణుగూరు పికే ఓపెన్‌కాస్ట్ డిప్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులకు సంబంధించి సింగరేణి బొగ్గు పరిశ్రమకే వేల అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ తవ్వకాల పొడిగింపుకు సింగరేణి పరిశ్రమకు మాత్రమే అపకాశం ఇచ్చి తీరాలని, లేదంటే అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. అలా కాకుండా అదాని, మెగా కృష్ణారెడ్డి, ఏఎంఆర్ లాంటి ప్రైవేటు కంపెనీలకు బొగ్గు బ్లాక్‌ను ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల తవ్వకాలు పొడిగింపును అప్పగిస్తే సంస్థలో అడుగు పెట్టనివ్వమని చెప్పారు. తెలంగాణ ఉద్యమ తరహాలో సింగరేణి సంస్థను కాపుడుకుంటామని, ఇందుకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. మణుగూరుప పికె ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులను సంగరిణికి అప్పగించకపోతే యావత్ సింగరేణి పరిశ్రమకే నష్టం వాటిల్లుతుందని, కంపెనీ మనుగడకే ప్రమాదం వాటిల్లుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందన్నారు. అలాగే డిఎంఎఫ్, సింగరేణి సిఎంఆర్ నిధులు స్థానిక ప్రాంతాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని విమర్శఇంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. సింగరేణి బొగ్గు పరిశ్రమను పరిరక్షించుకునేందుకు, బొగ్గు బ్లాకులు సాధించుకునేందుకు పరిరక్షణ సమితి పేరిట అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా కార్మిక సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. బొగ్గు పరిశ్రమను కాపాడుకునేందుకు అంతా భాగస్వాములు కావాలని పిలుపనిచ్చారు. ఈ సమాసమావేశంలో ఏఐటియూసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శులు మల్లిఖార్జునరావు, రాంగోపాల్, రమణమూర్తి, ఏఐటియూసి నాయకులు వీరస్వామి, క్రిష్టాఫర్, ఎర్రగాని కృష్ణయ్య, సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్ రాములు, బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, లక్ష్మీ నారాయణ, నరేష్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.